

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.5050)	590.00 (312.5050)	67,753	63,129
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	642.30 (3.77)	1009.48	512.82
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	170.40 (39.66)	39,669	2,400

చికెన్ ధరలు | లైవ్ : రూ.105 | డ్రెస్ : రూ.152 | స్కిన్‌లెస్ : రూ.172

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి
సహకరించాలి

- ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లోనే ఆరు గ్యారెంటీల అమలు
- మహాలక్ష్మీ పథకంతో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం
- రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితి రూ.10లక్షలకు పెంపు
- ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- రైతులకు రూ.1,421కోట్లకు పైగా రుణమాఫీ
- రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి వెంకట్‌రెడ్డి



జిల్లా కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పిస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, ఆగస్టు 15: జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అందరి సహకారం అవసరమని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 48 గంటల్లోనే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. అందులో భాగంగా మహాలక్ష్మీ పథకం కింద జిల్లాలో 2.27కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని, అందుకు ఆర్టీసీకి రూ.98.26కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచామని, దీంతో జిల్లాలో 33,312 మంది లబ్ధి పొందగలిగారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా ప్రతీ నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్ల నిర్మాణం చేస్తామని, జిల్లాలో మొత్తం 21వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకం కింద 2,38,251 మందికి 4,23,390 సిలిండర్లను పంపిణీ చేశామని, అందుకు రూ.12.41కోట్లను ప్రభుత్వం సబ్సిడీగా చెల్లించిందన్నారు. గృహజ్యోతి పథకం కింద 200యూనిట్ల వరకు వినియోగదారులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, జిల్లాలో 2,13,390 జీరో బిల్లులు జారీ చేయగా, అందుకు ప్రభుత్వం రూ.36.15కోట్లను సబ్సిడీగా ఇచ్చిందన్నారు.

రైతులకు చేయూత

రైతులకు చేయూత ఇచ్చేందుకు రూ.2లక్షల వరకు బ్యాంకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. అందులో భాగంగా జిల్లాలో 1,71,788మంది రైతులకు చెందిన రూ.1,421.35కోట్ల రుణాలు మాఫీ అయ్యాయన్నారు. 'ప్రజావాణి' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయిలో 672 దరఖాస్తులకు 595 పరిష్కారం అయ్యాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 7,814దరఖాస్తులు రాగా, 5,785 పరిష్కరించామని, మండలాల్లో 6,549 దరఖాస్తులు రాగా, 5,317 పరిష్కారించామన్నారు. ఎస్ఎల్‌బీసీ ద్వారా 3లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని, డిండి ఎత్తిపోతల పథకం ద్వారా 3,61,000 ఎకరాలకు నీటిని అందిస్తున్నామన్నారు. బ్రాహ్మణవెల్లెంలతో పాటు, ఉదయ సముద్రం, తదితర ప్రాజెక్టుల ద్వారా రైతులకు సాగునీటిని అందిస్తామన్నారు. రైతు భరోసా పథకం కింద రూ.15వేలు సాయంగా అందిస్తామని, అందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జిల్లా కేంద్రంలో ఐదెకరాల విస్తీర్ణంలో రూ.20కోట్లతో నర్సింగ్ కళాశాల నిర్మాణాన్ని చేపట్టామని, అది ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. రూ.20కోట్ల వ్యయంతో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాల అభివృద్ధి సంస్థ నిర్మాణాన్ని చేపట్టామని, పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రహదారుల అభివృద్ధిలో భాగంగా జిల్లాలో 2024-25 సంవత్సరంలో 241.90 కిలోమీటర్ల రోడ్లు, బ్రిడ్జిల మరమ్మతులకు రూ.512.81కోట్లు మంజూరు చేశామన్నారు.

సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమం కింద అన్ని వర్గాల ప్రజలకు పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం పలు పథకాల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. డీఆర్డీఏ ద్వారా బ్యాంకు లింకేజీ కింద రూ.355.34కోట్ల చెక్కును, శ్రీనిధి పథకం కింద రూ.25.22కోట్ల చెక్కును అందజేశారు. పరిశ్రమలశాఖ ద్వారా వాణిజ్య వాహనాలకు రూ.11లక్షల చెక్కును, మెప్మా ద్వారా రూ.768.30లక్షల చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు మంత్రి ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు, శకటాలు

స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా ఏర్పాటుచేసిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ శాఖలు అభివృద్ధిని తెలిపేలా శకటాలను రూపొందించగా, మొదటి ఉత్తమ శకటంగా వ్యవసాయశాఖ, రెండో ఉత్తమ శకటంగా డీఆర్డీఏ, మూడో స్థానంలో వైద్య ఆరోగ్యశాఖ శకటం, నాలుగో స్థానంలో అటవీశాఖ శకటాలు నిలిచాయి. అదేవిధంగా పలు శాఖలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై స్టాళ్లను ఏర్పాటు చేశాయి. ఈ స్టాళ్లను కలెక్టర్ సి.నారాయణరెడ్డి, తదితరులు సందర్శించి, సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవంలో ఎమ్మెల్సీలు నర్సిరెడ్డి, కోటిరెడ్డి, ఎస్పీ శరత్‌చంద్రపవార్, అదనపు కలెక్టర్లు టి.పూర్ణచంద్ర, జె.శ్రీనివాస్, అదనపు ఎస్పీ రాములు నాయక్, ఆర్డీవో రవి, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





సమరయోధులకు ఆత్మీయ పలకరింపు



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

సీజనల్ వ్యాధులపై
అప్రమత్తంగా ఉండాలి

- ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకుడు బి.రవీందర్‌నాయక్



హాలియా ఆస్పత్రిలో రోగులతో మాట్లాడుతున్న రవీందర్‌నాయక్

నల్లగొండ, ఆగస్టు 15: జిల్లాలో ప్రబలుతున్న సీజనల్ వ్యాధులైన డెంగీ, చికెన్ గున్యా, మలేరియా తదితర వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకుడు బి.రవీందర్‌నాయక్ అన్నారు. గురువారం ఆయన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జిల్లావ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆయా ప్రాంతాల్లో వైద్య శిబిరాలను నిర్వహించి వ్యాధుల వ్యాప్తిని అరికట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉంటే, వ్యాధులను వెంటనే అరికట్టడానికి వీలవుతుందన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి జిల్లాస్థాయి అధికారి వరకూ ప్రజల ఆరోగ్యంపై అప్రమత్తతతో ఉండాలన్నారు. దోమల వ్యాప్తిని అరికట్టడంతోపాటు ఆ ప్రాంతాలపై పరిశుభ్రతను పాటించే విధంగా చూడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సక్రమంగా అమలు చేయాలన్నారు. శుక్రవారం నుంచి జిల్లావ్యాప్తంగా నిర్వహించే జ్వర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సర్వేలో ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, ఇతర సిబ్బందిని భాగస్వామ్యం చేయాలని, ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా క్షయ నివారణ అధికారి కల్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.వేణుగోపాల్ రెడ్డి, డా.అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

అన్ని జ్వరాలు డెంగీ కావు : రవీందర్ నాయక్

నాగార్జునసాగర్: ఈ సీజన్‌లో వచ్చే జ్వరాలు అన్ని డెంగీ జ్వరాలు కావని రవీందర్ నాయక్ అన్నారు. గురువారం ఆయన నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ఏరియా ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం వార్డుల్లో తిరిగి రోగులతో వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు వైద్య ఆగర్యో శాఖ ఇచ్చిన ప్రణాళిక ఎంత వరకు అమలవుతుందో తెలుసుకోవడానికి వచ్చినట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట మిర్యాలగూడ, దేవరకొండ, నల్లగొండ డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ గీత, డాక్టర్ రవి, డాక్టర్ వేణుగోపాల్, మలేరియా నివారణ అధికారి దుర్గయ్య, డాక్టర్ చక్రవర్తి, నాగేంద్రబాబు తదితరులు ఉన్నారు.

ప్రతీ రోజు జ్వర సర్వే చేయాలి

హాలియా: వైద్యాధికారులు ప్రతీ రోజు జ్వరాల సర్వే చేయాలని బి.రవీందర్‌నాయక్ అన్నారు. హాలియా పీహెచ్‌సీని నల్లగొండ డీఎమ్‌హెచ్‌వో శ్రీనివాస్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణకోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం పీహెచ్‌సీ పీహెచ్‌సీ ప్రాంగణాన్ని పరిశీలించి, జ్వరాలు, మందులు, ర్యాపిడ్ టెస్ట్ కిట్ల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ రామకృష్ణ, వేణుగోపాల్‌రెడ్డి, గీతావాణి, రవి పాల్గొన్నారు.

ప్రకృతి రమణీయం.. కృష్ణమ్మ సోయగం

- వైజాగ్‌కాలనీలో కనువిందు చేస్తున్న ప్రకృతి అందాలు
- చేపల కూరకు భలే గిరాకీ
- శివుని చెంతకు చేరిన కృష్ణమ్మ
- వైజాగ్‌కాలనీకి పెరిగిన వరద నీరు


చుట్టూ కొండలు.. మధ్యలో కాలనీ.. కాలనీని ఆనుకొని కృష్ణమ్మ సోయగం. ఈ అందాలను తిలకించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రకృతి ప్రేమికులు వస్తుంటారు. ఒకసారి ఇక్కడికి వచ్చి వెళ్లిన వారు మళ్లీ మళ్లీ వస్తూనే ఉంటారు. ఇక్కడి చేపలకు భలే గిరాకీ ఉంటుంది. కృష్ణానది తీరాన పట్టిన ఈ చేపలు భలే రుచిగా ఉండడంతో, పర్యాటకులు కొనుగోలు చేసి, ఇక్కడే ఘుమఘుమల వంటకాలు చేసుకొని ఆరగించి వెళుతుంటారు.

- దేవరకొండ



అటు కృష్ణమ్మ.. ఇటు పచ్చని కొండల నడుమ మంత్ర ముగ్ధుల్ని చేస్తున్న వైజాగ్ కాలనీ

కృష్ణానది పరివాహక ప్రాంతం, ఎగువభాగంలో వర్షాలు సమృద్ధిగా కురవడంతో శ్రీశైలం ప్రాజెక్టు నిండింది. శ్రీశైలం నీటిని దిగువ భాగంలో ఉన్న నాగార్జునసాగర్‌కు విడుదల చేయడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండింది. దీంతో కృష్ణాపరివాహక ప్రాంతమైన నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ము మండలం నీటిమట్టం ఘననీయంగా పెరిగింది. నీటి ప్రవాహం పెరగడంతో ప్రకృతి అందాలు చిగురిస్తున్నాయి. చుట్టూ ఎత్తయిన కొండలు, నల్లమల అడవులు ఉండడంతో పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. దీంతోపాటు పెద్దమునిగల్, వైజాగ్‌కాలనీ, కృష్ణాపరివాహక ప్రాంతంలో ఇటీవల నిర్మించిన శివాలయం చెంతకు కృష్ణమ్మ చేరుకొని చుట్టూ ప్రవహిస్తుంది. గత రెండేళ్లుగా కృష్ణానదిలో నీరులేక పోవడంతో వైజాగ్‌కాలనీ మత్స్యకారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుండడంతో కృష్ణా పరివాహక ప్రాంతానికి వరదనీరు భారీగా పెరిగింది. దీంతో పర్యాటకుల రద్దీ పెరిగింది. వైజాగ్‌కాలనీ చేపలకు ప్రత్యేకంకావడంతో ప్రకృతి రమనీయమైన దృశ్యాలు తిలకించడంతోపాటు చేపలను ఆరగించి, అనుభూతి పొందుతున్నారు. వైజాగ్‌కాలనీ పర్యాటకంగా అభివృద్ధి చేయాలని పర్యాటకులు కోరుతున్నారు. గత ప్రభుత్వం ఏకో టూరిజం ఏర్పాటుకు స్థలం, నిధులు కేటాయించి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించినప్పటికీ ఎకోటూరిజం ఏర్పాటు పనులు నిలిచిపోయాయి. ఇదిలా ఉంటే కృష్ణా పరివాహక ప్రాంతంలో ప్రతీ సంవత్సరం పదినుంచి పదిహేను మంది వరకు పర్యాటకులు విహారయాత్రకు వచ్చి మృత్యువాత పడిన ఘటనలున్నాయి. దీంతో పోలీస్‌శాఖ అప్రమత్తమై నిఘా ఏర్పాటుచేసి మరబోట్లలో పర్యటించకుండా, ఈతకు వెళ్లకుండా చర్యలు చేపడుతోంది.



వైజాగ్ కాలనీలో శివుడి విగ్రహం

వైజాగ్‌కాలనీకి చేరుకోండిలా..

వైజాగ్‌కాలనీకి వెళ్లాలంటే హైదరాబాద్ నుంచి 93 కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లికి చేరుకోవాలి. అక్కడి నుంచి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవరకొండకు రావాల్సి ఉంది. దేవరకొండ నుంచి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న పోలేపల్లి గేటుకు చేరుకొని అక్కడినుంచి నేరేడుగొమ్ము, పెద్దమునిగల్ గ్రామాల మీదుగా 30 కి.మీ.లు ప్రయాణిస్తే వైజాగ్‌కాలనీ వస్తుంది.

పెరిగిన చేపలవేట.. మత్స్యకారుల్లో ఆనందం

కృష్ణా పరివాహక ప్రాంతానికి కృష్ణానీరు పెరగడంతో చేపలవేటపై ఆధారపడిన మత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పర్యాటకుల రద్దీ పెరగడం, చేపల గిరాకీ పెరగడంతో ఆనందం వ్యక్తంచేస్తున్నారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో కృష్ణానీరు పెరగడంతో చేపలు అధిక మొత్తంలో వస్తున్నాయని, కొన్నేళ్లలో నీరులేక ఇబ్బందులుపడ్డామని మత్స్యకారులు చెబుతున్నారు.

ఎకో టూరిజం పూర్తిచేసి సౌకర్యాలు కల్పిస్తాం



నేరేడుగొమ్ము మండలం కృష్ణా పరివాహక ప్రాంతంలో పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎకో టూరిజం పూర్తిచేస్తాం. పర్యాటకులకు ఆహ్లాదాన్ని, ఆనందం, దైవభక్తి కలిగే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం.

బాలునాయక్, ఎమ్మెల్యే, దేవరకొండ, నల్లగొండ

డిండి ఆయకట్టుకు 20 రోజుల వరకే నీరు

డిండి, ఆగస్టు 15: డిండి ప్రాజెక్టు ఆయకట్టుకు 20రోజుల వరకు మాత్రమే సరిపడా నీరు నిల్వ ఉందని సంబంధిత అధికారులు గురువారం తెలిపారు. ప్రాజెక్టు నీటిని జూన్ 28న వానాకాలం సాగుకు విడుదల చేశారు. రిజర్వాయర్ గరిష్ఠ నీటిమట్టం 36 అడుగులు(2.4 టీఎంసీలు)కాగా, నీటి విడుదలచేసే సమయంలో రిజర్వాయర్‌లో 26 అడుగులమేర (1.2 టీఎంసీలు) నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టును చూసి సుమారు 12వేల ఎకరాల్లో రైతులు ఈ వానాకాలం వరినాట్లు వేశారు. మరో 10శాతం వరినాట్లు టెయిల్ ఎండ్‌లో మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 16 అడుగులు(0.4టీఎంసీలు) నీరు నిల్వ ఉంది. వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రాజెక్టులోకి నీరు చేరకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రూ.లక్షల పెట్టుబడులు పెట్టిన రైతులు దిక్కు తోచనిస్థితిలో ఉన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా డిండి రిజర్వాయర్ నింపి పంట పొలాలను కాపాడాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీ రఘువీర్

మాడ్గులపల్లి, సూర్యాపేటటౌన్, ఆగస్టు 15: రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తోపుచర్ల, గున్‌రెడ్డిగూడెం గ్రామాల్లో ఉన్న వరదకాల్వలో ఉన్న కంపచెట్లను తొలగించే పనులను ప్రారంభించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమంకోసం పనిచేస్తుందని, రైతు రుణమాఫీతోపాటు రైతుబీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. వరదకాల్వలో ఉన్న వ్యర్థాలను, కంపచెట్లను పూర్తిగా తొలగించాలన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ కొండేటి మల్లయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు దామిడి గోపాల్‌రెడ్డి, మంగ యాదయ్య, పుల్లెంల నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం పురుషోత్తంరెడ్డి, షఫి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సూర్యాపేటలో దిగుమతి యూనియన్ హమాలీ కార్యాలయంలో పలువురు కాంగ్రెస్‌లో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



పేటలో పార్టీలో చేరుతున్న వారికి కండువా కప్పుతున్న ఎంపీ రఘువీర్

గుట్టపై కొనసాగుతున్న పవిత్రోత్సవాలు



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ప్రధానాలయంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు అభిషేకం, హోమం నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి అర్బన్, ఆగస్టు 15: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రంలో పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజైన గురువారం అర్చకస్వాములు ప్రత్యేక హోమ కార్యక్రమాలు నిర్వహించారు. గడిచిన ఏడాది కాలంలో తెలిసీతెలియక చేసే తప్పుల నివారణకు ఏటా పవిత్రోత్సవాలు చేపట్టడం ఆనవాయితీ. ఈ వేడుకల్లో భాగంగా గురువారం ఉదయం నవకలశ స్నపనం, యాగశాలలో ద్వార తోరణ పూజ, కుంభారాధన చేపట్టిన అర్చకస్వాములు ప్రత్యేక హోమ కార్యక్రమాలు నిర్వహించారు. లఘు పూర్ణాహుతి, గర్భాలయంలో మూలవరులకు లఘు పవిత్రధారణ చేపట్టిన అనంతరం మహా నివేదన తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం సుదర్శ చక్రారాధన, ఆవాహనం చేసి, అభిషేకించి ఏటా ఒక రోజు వేసే పూలమాల వేశారు. వేద మంత్రోచ్చరణల నడుమ మంగళవాయిద్యాలు మార్మోగుతుండగా, అర్చకస్వాములు పాంచరాత్రాగమ శాస్త్ర రీతిలో పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.


నేటి ఉత్సవాలు

శుక్రవారం జరిగే పవిత్రోత్సవాల్లో భాగంగా ఉదయం మహాపూర్ణాహుతి, స్వామిఅమ్మవార్లకు, ఆళ్వార్లకు, అర్చకస్వాములకు పవిత్రధారణతో పవిత్రోత్సవం పరిసమాప్తి అవుతాయని వేదపండితులు తెలిపారు.

యాదగిరికొండపై భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులతో గురువారం యాదగిరికొండపై రద్దీ నెలకొంది. స్వాతంత్ర్య దినోత్సవం సెలవు రోజు కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో వాహనాలపై తరలివచ్చారు. సుమారు 20వేల మంది భక్తులు క్షేత్ర దర్శనానికి రాగా ప్రత్యేక, ధర్మదర్శన క్యూలైన్లలో భక్తుల రద్దీ కొనసాగింది. ప్రధానాలయం, కల్యాణోత్సవం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, ప్రసాద విక్రయశాలల వద్ద భక్తుల రద్దీ ఉండగా, ఆలయ ఉత్తర దిశలో ఫొటోలు దిగేందుకు పోటీపడ్డారు. భక్తులను కొండపైకి తరలించేందుకు ఆర్టీసీ అధికారులు ఏర్పాటుచేశారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.28,10,361 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు. కాగా స్వామివారిని తెలంగాణ టూరిజం ఎండీ డాక్టర్ కే లక్ష్మి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద కుటుంబసభ్యులతో వేర్వేరుగా దర్శించున్నారు. వేద పండితులు వారికి ఆశీర్వచనం చేసి ప్రసాదాలను అందజేశారు. అంతకుముందు ప్రత్యేక పూజల్లో వారు పాల్గొన్నారు.

సీఎం నుంచి మెడల్స్ అందుకున్న పోలీసులు


సీఎం రేవంత్‌రెడ్డి నుంచి మెడల్స్ అందుకుంటున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, ట్రాఫిక్ ఏఎస్ఐ శ్రీనివాస్

కోదాడ / చౌటుప్పల్ రూరల్, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉమ్మడి జిల్లాకు చెందిన పోలీసులు సీఎం రేవంత్‌రెడ్డి నుంచి మెడల్స్ అందుకున్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ డీఎస్పీ మామిళ్ల శ్రీధర్‌రెడ్డి, యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాస్‌లు ఇండియన్ పోలీస్‌మోడల్‌ను అందుకున్నారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం వీరికి మెడల్స్‌ను అందజేశారు. వీరికి సీనియర్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

ఎర్రకోట వద్ద వేడుకల్లో కోదాడ విద్యార్థిని


ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న విద్యార్థిని నిరంజన

కోదాడ రూరల్, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా భారత రక్షణశాఖ బాలలకు వివిధ పోటీలను నిర్వహించింది. అత్యుత్తమంగా నిలిచిన 250మంది చిన్నారులను న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జరిగే స్వాతంత్ర్య వేడుకలకు ఆహ్వానించింది. ప్రధాని నరేంద్రమోదీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే ఈ కార్యక్రమంలో చిన్నారులను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించారు. అందులో భాగంగా కోదాడ తేజ విద్యాలయానికి చెందిన ఆరో తరగతి విద్యార్థిని నిరంజన స్వాతంత్ర్య పోరాటయోధుల ఫ్యాన్సీ డ్రెస్ ఫొటో కాంటెస్టులో ఎంపికై రక్షణ శాఖ ఆహ్వానంతో వేడుకల్లో పాల్గొన్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి గురువారం విలేకరులకు తెలిపారు.

అక్రమంగా నిల్వచేసిన మద్యం పట్టివేత

వలిగొండ, ఆగస్టు 15 : నిబంధనలకు విరుద్ధంగా నిల్వ చేసిన మద్యాన్ని గురువారం యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన భీమగాని రంగయ్య కిరాణా దుకాణం నడుపుతున్నాడు. అందులో వివిధ రకాలకు చెందిన 40 బాటిళ్లను నిల్వచేసినట్లు విశ్వసనీయ సమాచారం అందడంత పోలీసులు తనిఖీలు చేపట్టారు. సదరు మద్యాన్ని స్వాధీనం చేసుకొని దుకాణ యజమాని రంగయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

భువనగిరిలో చైన్ స్నాచింగ్


సంఘటనా స్థలంలో విచారణ జరుపుతున్న పోలీసులు

భువనగిరి టౌన్, ఆగస్టు 15 : యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలో గురువారం రాత్రి చైన్‌స్నాచింగ్ జరిగింది. స్థానిక ఆర్‌బీ నగర్‌కు చెందిన సిరికొండ భాగ్యలక్ష్మి తన స్నేహితురాలితో కలిసి పనినిమిత్తం వెళ్తుంది. కిసాన్‌నగర్‌లో ఎదురుగా రెండు బైక్‌లపై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆమె మెడలోంచి రూ.3.50లక్షల విలువైన ఐదు తులాల బంగారు పుస్తెలతాడును అపహరించుకుపోయారు. అయితే ఆ సమయంలో వీధిదీపాలు వెలగకపోతుండడంతో ఆ ప్రాంతమంతా చీకటిగా ఉంది. గొలుసు అపహరించిన వ్యక్తుల బైక్‌ల వెనుక వారిద్దరూ అరుస్తూ పరిగెత్తినా ఫలితం దక్కలేదు. సమాచారం తెలుసుకున్న పట్టణ ఎస్ఐ మల్లయ్య సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. సీసీ కెమెరాల ఫుటేజీలను సేకరిస్తున్నారు.

నకిరేకల్ మునిసిపల్ తాత్కాలిక చైర్మన్‌గా ఉమారాణి


తాత్కాలిక చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపడుతున్న ఉమారాణి

నకిరేకల్, ఆగస్టు 15 : నల్లగొండ జిల్లా నకిరేకల్ మునిసిపాలిటీ తాత్కాలిక చైర్‌పర్సన్‌గా ప్రస్తుత వైస్‌చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్‌గా ఉన్న రాచకొండ శ్రీనివాస్‌గౌడ్‌పై ఈ నెల 12వ తేదీన అవిశ్వాసం నెగ్గడంతో ఆయన పదవిని కోల్పోయాడు. దీంతో వైస్‌చైర్మన్ మురారిశెట్టి ఉమారాణిని తాత్కాలిక చైర్‌పర్సన్‌గా నియమిస్తూ కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల జారీ చేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో గురువారం ఆమె పదవీ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బాలయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పంటకాల్వలకు నీళ్లు

- ● ఫలించిన రైతుల శ్రమదానం
- ● ముమ్మరం కానున్న వరినాట్లు


పూడిక తొలగించిన కాల్వ ద్వారా పొలాలకు వెళ్తున్న నీరు

నిడమనూరు, ఆగస్టు 15 : రైతుల శ్రమ ఎట్టకేలకు ఫలించింది. పంట కాల్వలకు సజావుగా సాగునీరు వస్తుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాగు పనులను ముమ్మరం చేస్తున్నారు. నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలోని ఎల్ 4-5 ఎత్తిపోతల పథకం కింద పంట కాల్వలకు ఈ నెల 13 నుంచి నీటిని విడుదల చేశారు. దీంతో ఆయకట్టు కింద వరినాట్లు ముమ్మరం కానున్నాయి. రెండేళ్లుగా సాగర్ కాల్వలకు నీటి విడుదల లేకపోవడంతో ఎత్తిపోతల పథకాల కింద భూములు కూడా సాగుకు నోచుకోలేదు. ఈ ఏడాది ఎగువ నుంచి వచ్చిన భారీ వరదలతో నాగార్జునసాగర్ జలాశయంలో సమృద్ధిగా నీరు చేరడంతో కాల్వలకు నీటిని విడుదల చేశారు. కానీ ఎత్తిపోతల పథకాల కింద పంటకాల్వలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కాల్వల్లో పూడిక పేరుకుపోవడంతో పాటు కంపచెట్లు, పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగాయి. దీనికితోడు అనేకచోట్ల గండ్లు, బుంగలు పడటంతో పంట కాల్వల ద్వారా ముప్పారం భూములకు సక్రమంగా సాగునీరు చేరే అవకాశం లేదు. దీంతో గ్రామానికి చెందిన పలువురు రైతులు తెలకపల్లి శంకర్ ఆధ్వర్యంలో శ్రమదానానికి ముందుకొచ్చారు. సొంత ఖర్చులతో కాల్వల్లో పెరిగిన కంపచెట్లు, పూడికను జేసీబీతో యుద్ధప్రాతిపదికన తొలగించుకున్నారు. అంతేగాకుండా గండ్లు, బుంగలు పడిన చోట్ల పొలాలకు సాగునీరు సక్రమంగా పారేందుకు పటిష్ఠంగా సీసీ ఏర్పాటు చేసుకున్నారు. అధికారులు కూడా రైతులకు కావాల్సిన కొంతమేరకు సామాగ్రిని అందించారు. దీంతో దెబ్బతిన్న పంటకాల్వలు రైతుల శ్రమతో ఎట్టకేలకు మెరుగయ్యాయి. మంగళవారం నుంచి కాల్వలకు నీటిని వదలడంతో కాల్వల్లో నీటి ప్రవాహం కనిపిస్తోంది. రెండేళ్ల తర్వాత తమ భూములకు నీళ్లు అందుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాల్వల ద్వారా సజావుగా సాగునీరు వస్తుండటంతో లిఫ్టు కింద సేద్యం ముమ్మరం కానుందని రైతులు ఆశాభావంతో ఉన్నారు. కాగా ఈ ఎత్తిపోతల పథకం కింద నిడమనూరు, త్రిపురారం మండలాల్లోని మూడు గ్రామాల్లో 1,850 ఎకరాలు సాగులోకి రానున్నాయి.


పంటకాల్వలకు నీటిని విడుదల చేసిన దృశ్యం

రెండు గేట్ల నుంచి సాగర్ నీటి విడుదల

నాగార్జునసాగర్, కేతేపల్లి, ఆగస్టు 15: నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండు క్రస్ట్‌గేట్లను ఐదు అడుగుల మేరఎత్తి 16,200 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు(312.0450టీఎంసీలు) కాగా ప్రస్తుతం పూర్తిస్థాయిలో ఉంది. ఎగువన శ్రీశైలం కుడి, ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తూ సాగర్‌కు 67,753 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. దీంతో సాగర్ నీటి మట్టం ప్రస్తుతం 590 అడుగులుగా ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 8023 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 7,518 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,988 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, వరద కాల్వ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని రెండు క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి 16,200 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 63,129 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా ఎగువ నుంచి 67,753 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు వచ్చి చేరుతోంది.

గరిష్ఠానికి చేరువలో 'పులిచింతల'

మేళ్లచెర్వు : ఉభయ తెలుగు రాష్ట్రాల సరిహద్దులోని పులిచింతల ప్రాజెక్టు గరిష్ఠ మట్టానికి చేరువలో ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు(45.77) టీఎంసీలు కాగా గురువారం సాయంత్రానికి 173.91(40.47టీఎంసీ)అడుగులకు చేరువైంది. ఇదిలా ఉండగా ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 56,603 క్యూసెక్కులు కాగా తెలంగాణ జలవిద్యుదుత్పత్తి కేంద్రం నుంచి 16 వేల క్యూసెక్కుల నీటిని వినియోగిస్తూ నాలుగు యూనిట్ల ద్వారా 100 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తున్నారు. ప్రాజెక్టు అన్నిగేట్లు మూసివేయగా అవుట్ ఫ్లో 16వేలు క్యూసెక్కులు నమోదైంది.


డిండి ప్రాజెక్టు ఆయకట్టుకు 20 రోజులవరకే నీరు

డిండి: నల్లగొండ జిల్లాలోని డిండి ప్రాజెక్టు ఆయకట్టుకు 20 రోజులవరకు మాత్రమే సరిపడా నీరు నిల్వఉన్నట్లు అధికారులు గురువారం తెలిపారు. జూన్ 28 నుంచి వానాకాలం సీజన్ సాగు కోసం విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ గరిష్ఠనీటిమట్టం 36(2.4టీఎంసీలు)అడుగులు కాగా నీటి విడుదలచేసే సమయంలో రిజర్వాయర్‌లో 26(1.2 టీఎంసీలు)అడుగులమేర నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టులో నీటి ఆధారంగా సుమారు 12వేల ఎకరాల్లో రైతులు వరినాట్లు వేశారు. మరో 10శాతం వరినాట్లు టెయిల్‌ఎండ్‌లో మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 16 (0.4టీఎంసీలు) అడుగులు నీరు నిల్వ ఉంది. ఎగువ నుంచి ప్రాజెక్టులోకి నీరు చేరకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. లక్షలలో పెట్టుబడులుపెట్టిన రైతులు దిక్కుతోచనిస్థితిలో ఉన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా డిండి రిజర్వాయర్ నింపి ఈ సీజన్‌లో పంట పొలాలను కాపాడాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

'మూసీ'కి నిలకడగా ఇన్‌ఫ్లో

నల్లగొండ జిల్లా కేతేపల్లిలోని మూసీ ప్రాజెక్టుకు ఎగువ నుంచి ఇన్‌ఫ్లో నిలకడగా కొనసాగుతోంది. గురువారం సాయంత్రానికి 1009.48 క్యూసెక్కులుగా నమోదైంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645అడుగులు కాగా, ప్రస్తుతం 642.30 అడుగులుగా నమోదైంది. 4.46టీఎంసీల పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల ప్రాజెక్టులో 3.77టీఎంసీల నీరు నిల్వ ఉంది. మూసీ కుడి, ఎమడ కాల్వలకు 256.41 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు.

పర్యాటకులు పోలీసుల సూచనలు పాటించాలి: సీఐ


సీఐ విడుదల చేసిన రూట్ మ్యాప్

నాగార్జునసాగర్ : ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌కు నిత్యం పెద్దసంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ప్రస్తుతం ప్రాజెక్టు నిండి క్రస్ట్‌గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్న నేపథ్యంలో పర్యాటకుల తాకిడి మరింత పెరిగింది. దీనికి తోడు వరుస సెలవులతో రాష్ట్రంలోని నలుమూలల నుంచి ప్రాజెక్టు సందర్శనకు పర్యాటకులు తరలివస్తున్నారు. దీంతో సాగర్‌కు వచ్చే మార్గంలో మలుపులు ఎక్కువగా ఉండటంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అదే కాకుండా ట్రాఫిక్ జాం సమస్య ఏర్పడుతోంది. పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసులు సూచనలు పాటించాలని సీఐ బీసన్న అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు.

- ● పోలీసులు సూచించిన ప్రదేశంలోనే వాహనాలను నిలపాలి
- ● సాగర్ ప్రధాన రహదారి మొత్తం ఘాట్ రోడ్డు ఉంది. కాబట్టి ఇతర వాహనాలను ఓవర్ టేక్ చేయవద్దు
- ● కృష్ణానదిలో వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున నదిలోకి పర్యాటకులు వెళ్లొద్దు.
- ● పర్యాటకులు సాగర్‌లో ఉన్న పర్యాటక ప్రాంతాలను గురించి పర్యాటక శాఖ సిబ్బందిని అడిగి తెలుసుకోవాలి.

పోలీసులు సూచించిన పార్కింగ్ ప్రదేశాలు

- ● ప్రధాన రహదారి కొత్త వంతెన నుంచి టీఎస్‌జెన్‌కో ప్రధాన జల విద్యుత్ కేంద్రం దారిలో శివాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా..
- ● జెన్‌కో అతిథిగృహం నుంచి డీఏవీ పాఠశాల మీదుగా టైగర్ వ్యాలీకాలనీలో 420 గ్యాలరీ లైన్ వరకు..
- ● డీఏవీ పాఠశాల మైదానంలో
- ● జెన్‌కో ఎస్‌బీటీ ఏటీఎం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ ప్రదేశాల్లోనే పర్యాటకులు తమ వాహనాలను పార్కింగ్ చేయాలని సీఐ కోరారు.

వల కాళ్లకు చిక్కి యువకుడి మృతి


శ్రీనివాస్ మృతదేహం

కేతేపల్లి, ఆగస్టు 15 : చేపల వేటకు వెళ్లిన యువకుడు వలలో చిక్కుకుని మృతి చెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం బొప్పారం గ్రామ శివారులోని మూసీ ప్రాజెక్టు కుడి కాల్వ తూము వద్ద గురువారం సాయంత్రం జరిగింది. ఎస్ఐ శివతేజ తెలిపిన మేరకు సంఘటన వివరాలిలా ఉన్నాయి. నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన బైరబోయిన శ్రీనివాస్(30) అదే గ్రామానికి చెందిన కిరణ్, వెంకన్న, రాంమూర్తిలతో కలిసి మూసీ ప్రాజెక్టులో చేపల వేటకు విసురుడు వలలతో వచ్చారు. ప్రాజెక్టు కుడి కాల్వకు నీటి విడుదల కొనసాగుతుండడంతో అక్కడే వలలు విసురుతూ చేపలు పడుతున్నారు. నీటి ఉధృతి అధికంగా ఉండడంతో వల విసిరే క్రమంలో అదుపుతప్పి కాల్వ నీటిలో పడిపోయిన శ్రీనివాస్ కాళ్లకు వల చుట్టుకోవడంతో కదలలేని స్థితిలో నీటిలో మునిగిపోయాడు. ఇది చూసిన తోటి వారు కేకలు వేయడంతో పరిసరాల్లోని వారు అక్కడకు చేరే సరికే శ్రీనివాస్ పూర్తిగా నీటిలో మునిగిపోయాడు. దీంతో వారు నోములలోని కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో అక్కడ నుంచి వచ్చిన వారు కాల్వలో వెతికి శ్రీనివాస్ మృదేహాన్ని నీటి నుంచి వెలికితీశారు. సమాచారం అందుకున్న ఎస్ఐ శివతేజ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని శ్రీనివాస్ మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు నకిరేకల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాస్ భార్య నాగమణి ఫిర్యాదు మేరకు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ వివరించారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి ...

మఠంపల్లి, ఆగస్టు 15: అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం బక్కమంతులగూడెంలో జరిగింది. ఎస్ఐ రామాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం చౌటపల్లి గ్రామానికి చెందిన ఐతగాని నాగార్జున(34) మైహోం పరిశ్రమలో వెల్డర్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 13న ఉదయం విధులకు వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అదేరోజు సాయంత్రం ఇంటికి రాలేదు. స్నేహితుల, బంధువుల ఇంటికి వెళ్లి ఉంటాడని భావించిన కుటుంబసభ్యులకు గురువారం ఉదయం బక్కమంతులగూడెం గ్రామ శివారులో గాయాలతో చనిపోయి ఉండటాన్ని చిట్యాల వీరారెడ్డి చూసి సమాచారం ఇచ్చాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బైక్ పైనుంచి పడి చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. నాగార్జున తండ్రి కొండలు ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. నాగార్జునకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

పులిచింతల ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో

గుర్తుతెలియని మృతదేహం

మేళ్లచెర్వు, ఆగస్టు 15 : పులిచింతల బ్యాక్ వాటర్‌లో గురువారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైందని సూర్యాపేట జిల్లా చింతలపాలెం ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పులిచింతల ప్రాజెక్టు ఎగువ భాగాన పాత వెల్లటూరు సమీపంలో సుమారు 35,40 ఏళ్ల వయస్సు కలిగిన వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారన్నారు. వ్యక్తి చనిపోయి సుమారు రెండు, మూడు రోజులవుతుందని, అతడి ఒంటిపై మెరున్ కలర్ షర్ట్, నల్లప్యాంట్ ధరించారని, మృతదేహాన్ని హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించామన్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడికి మతిస్థిమితం సరిగా లేదని, కొద్దిరోజులుగా ఈ ప్రాంతంలో సంచరిస్తున్నాడని, మతిస్థిమితం సరిగా లేనందునే ప్రాజెక్టు వాటర్‌లో మునిగి చనిపోయినట్లుగా బావిస్తున్నామన్నారు. మృతదేహంపై ఎటువంటి గాయాలు లేవని ఆనవాళ్లు తెలిసిన వారు 8712686047 సెల్‌నెంబర్‌లో సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు.

భువనగిరి సమీపంలో రైలుపట్టాలపై

భువనగిరి టౌన్, ఆగస్టు 15: యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి సమీపంలోని భువనగిరి- పగిడిపల్లి రైల్వేస్టేషన్ల మధ్య రైలుపట్టాలపై గురువారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు భువనగిరి రైల్వే పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ జే కృష్ణారావు తెలిపారు. గుర్తుతెలియని పురుషుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నట్లు తెలిపారు. మృతుడు సుమారు 45 ఏళ్ల వయస్సు ఉంటాడని, లేత ఆకుపచ్చ టీషర్ట్, ఆకుపచ్చ నైట్ పాయింట్ బ్లాక్ షూ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచినట్లు, మృతుని ఆచూకీ తెలిసిన వారు సెల్ నెంబర్లు 9848222169, 8712568454కు సమాచారం ఇవ్వాలని కోరారు.

అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

భువనగిరి టౌన్, ఆగస్టు 15 : ఇంటి నుంచి అదృశ్యమైన వ్యక్తి నాలుగు రోజుల అనంతరం మృతి చెందాడు. అతడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ధోబీవాడకు చెందిన తాపీమేస్త్రీ రత్నపురం ముత్యాలు(52) ఈ నెల 11న ఇంటి నుంచి అదృశ్యమయ్యాడు. ఆ రోజంతా వెతికినా ఆచూకీ లభించకపోవడంతో 12న పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం ఉదయం మండలంలోని పడిగిపల్లిలోని ఓ కల్వర్టులో ఓ మృతదేహం పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో మృతదేహాన్ని వెలికి తీశాక అప్పటికే నమోదైన మిస్సింగ్ కేసు ఫొటో ఆధారంగా మృతుడిని గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అప్పగించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

బైక్‌ల దొంగ అరెస్టు

సూర్యాపేట క్రైం, ఆగస్టు 15 : ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి బైక్‌లను దొంగిలించి వాటి విక్రయం ద్వారా వచ్చిన డబ్బుతో జీవనం సాగిస్తున్న దొంగను సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి ఎనిమిది బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. గురువారం రాత్రి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ జీ రాజశేఖర్ కేసు వివరాలు వెల్లడించారు. ఈ నెల 15వ తేదీన పట్టణ ఎస్ఐ లింగయ్య సిబ్బందితో కలిసి ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్నాడు. ఆ సమయంలో చౌటుప్పల్ పట్టణానికి మండల కిరణ్‌కుమార్ బైక్‌పై ఖమ్మం వెళ్తున్నాడు. పోలీసులు అతడిని ఆపి తనిఖీ చేసేందుకు ప్రయత్నించగా పారిపోయే ప్రయత్నించాడు. వెంటనే అతడిని పట్టుకొని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పలేదు. పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించడంతో కొంతకాలంగా సూర్యాపేట, ఖమ్మం, మిర్యాలగూడ, కోదాడ పట్టణాల్లో బైక్‌లను దొంగిలించినట్లు అంగీకరించాడు. అతడిపై కేసు నమోదు చేసి దొంగిలించిన బైక్‌లను స్వాధీన పర్చుకొని కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. సమావేశంలో పట్టణ ఎస్ఐ లింగయ్య, సిబ్బంది గొర్ల కృష్ణయ్య, గోదేశి కర్ణాకర్, జోగు సైదులు, ఆనంద్, మధు, సునీల్ ఉన్నారు.

జెండా పండుగ సంబురం



ఆంధ్రజ్యోతి కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న బ్రాంచి మేనేజర్ చంద్రశేఖర్

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్ వర్క్)

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లావ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఊరూ వాడా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. కలెక్టరేట్‌తో పాటు జెడ్పీ కార్యాలయంలో కలెక్టర్ సి. నారాయణరెడ్డి, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్రపవార్ జాతీయ జెండాను ఎగుర వేశారు. బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నాయకులు రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మునిసపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించగా రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు బండారు ప్రసాద్, వీరెల్లి చంద్రశేఖర్, పిల్లి రామరాజు పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో తుమ్మల మదుసూదన్‌రెడ్డి, ఎల్వీయాదవ్, ఆకునూరి సత్యనారాయణ, గుండు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో బ్రాంచి మేనేజర్ డి. చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ కార్యదర్శి నెల్లికంటి సత్యం జెండా ఎగురవేశారు.

● డిండిలో తహసీల్దార్ ఆంజనేయులు, నీటిపారుదలశాఖ ఈఈ శ్రీధర్‌రావు, ఎంపీడీవో డానియెల్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ రాజు, తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలు ఎగురవేశారు.

● చింతపల్లిలో ఎంపీడీవో సుజాత, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎస్ఐ యాదయ్య, వైద్యాధికారి శ్రీదేవి, జాతీయ పతాకాలు ఎగరవేశారు.

● కొండమల్లేపల్లిలో వివిధ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, ఎంపీడీవో రాంరెడ్డి, తహసీల్దార్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

● నాగార్జునసాగర్ ప్రధాన డ్యాంపై సీఈ నాగేశ్వర్‌రావు, మునిసిపాలిటీలో చైర్‌పర్సన్ అన్నపూర్ణ, బుద్ధవనంలో ఓఎస్‌డీ సుధాన్‌రెడ్డి, విజయవిహార్‌లో మేనేజర్ కిరణ్, లాంచీ స్టేషన్‌లో మేనేజర్ హరినాయక్, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ భీనన్న జాతీయ జెండాలు ఎగురవేశారు.

● పెద్దవూరలో తహసీల్దార్ పావని పరోజ, ఎంపీడీవో ఉమాదేవి, ఎస్ఐ వీరాబాబు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు.

● శాలిగౌరారంలో తహసీల్దార్ అబ్దుల్ సత్తార్, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎస్ఐ సైదులు, మార్కెట్ కార్యదర్శి చీనానాయక్, ఏవో సౌమ్యశృతి తమ కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

● వేములపల్లిలో ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ కోటేశ్వరి, ఎస్ఐ విజయ్‌కుమార్, వైద్యాధికారి సుచరిత జెండాను ఎగురవేశారు.

● చిట్యాలలో పోలీస్‌స్టేషన్‌లో సీఐ నాగరాజు, మునిసిపల్ కార్యాలయంలో చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణ జెండా ఆవిష్కరించారు.

● హాలియాలో తహసీల్దార్ జయశ్రీ, మునిసిపల్ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, ఎంపీడీవో సుజాత, సీఐ జనార్ధన్‌గౌడ్, ఎస్ఐ సతీష్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు.

● చండూరు రూరల్‌లో ఎంపీడీవో మాధవరెడ్డి జెండా ఎగురవేశారు.

● నార్కట్‌పల్లిలో తహసీల్దార్ ఎల్. వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీవో(ఎఫ్ఏసీ) సుధాకర్, ఎస్ఐ క్రాంతికుమార్, పీఆర్‌డీఈఈ మహేశ్, చెర్వుగట్టు ఆలయ ఈవో సిరికొండ నవీన్‌కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

● మిర్యాలగూడ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు సాదినేని శ్రీనివాసరావు, టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బంటు వెంకటేశ్వర్లు జెండా ఎగురవేశారు.

● కనగల్‌లో ప్రత్యేకాధికారి సదానందం, తహసీల్దార్ బి.పద్మ, ట్రాన్స్‌కో ఏఈ రాజశేఖరాచారి, ఏవో అమరేందర్‌గౌడ్, వైద్యాధికారి రామక్రిష్ణ, వెటర్నరీ డాక్టర్ బాబు తమ కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలు ఎగురవేశారు.

● తిరుమలగిరి(సాగర్)లో ఇన్‌చార్జి ఎంపీడీవో భిక్షంరాజు, ఇన్‌చార్జి తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎస్ఐ శ్రీనునాయక్, పశువైద్యాధికారి కేశవ్ అజ్మీరా, రైతు వేదిక వద్ద ఏఈవో నరేష్ జాతీయ జెండాలు ఎగరవేశారు.

● కట్టంగూరులో జరిగిన కార్యక్రమాల్లో తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎస్ఐ ఎన్. శ్రీను, ఎంపీడీవో జ్ఞానప్రకాష్‌రావు, మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, సూపరింటెండెంట్ చలపతి, ఆర్ఐ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● కేతేపల్లిలో పీఏసీఎస్‌లో డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ళ వెంకటరెడ్డి, ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎస్ఐ శివతేజగౌడ్, వైద్యాధికారి అర్చన కొండ్రు, వెటర్నరీ డాక్టర్ నవజీవన్, ఏవో పురుషోత్తం, ఏపీజీవీబీలో వెంకటేశ్వరరావు జాతీయ జెండాలను ఎగుర వేశారు.

● తిప్పర్తిలో ఎంపీడీవో వెంకటేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ జుబేదాబేగం, మహిళాసమాఖ్య అధ్యక్షురాలుసునీత, ట్రాన్స్‌కో ఏఈ రమ్య జెండా ఎగురవేశారు.

● నల్లగొండ పట్టణంలోని వీడి ఫౌండేషన్ చైర్మన్, 11వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి విజయ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కతాల్‌గూడెం, మామిల్లగూడెం, అంబేద్కర్‌నగర్‌లో విద్యార్థులకు పలకలు, నోట్ బుక్స్ ఆట బొమ్మలు, ప్లేట్లు అందజేశారు.

● గుర్రంపోడులో తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో మంజూల, ఎస్ఐ బి. శివప్రసాద్, వైద్యాధికారి భవాని చక్రవర్తి, ఏవో మాధవరెడ్డి, జాతీయ జెండాలు ఎగురవేశారు. కొప్పోలు గ్రామంలో గ్రామ యూత్ ఏర్పాటు చేసిన 108 అడుగుల జాతీయ పతాకంతో పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

● డిండిలో తహసీల్దార్ ఆంజనేయులు, నీటిపారుదలశాఖ కార్యాలయం వద్ద ఈఈ శ్రీధర్‌రావు, ఎంపీడీవో డానియెల్, ఎస్ఐ రాజు జెండాలు ఎగురవేశారు.

● మర్రిగూడలో సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐ రంగారెడ్డి, తహసీల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య, ఏఈవో హేమలత జెండా ఎగురవేశారు.

● మిర్యాలగూడ పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంప్ మైదానంలో మునిసిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 100 అడుగుల జాతీయ జెండాను ఎంపీ రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ, చెన్నూరు ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, గడ్డం వివేక్, మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ప్రారంభించారు. 100 అడుగుల జెండావిష్కరణ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు. సుమారు 15వేల మంది విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. 'నేను నా మిర్యాలగూడ' అక్షరమాలగా విద్యార్థులు నిలబడటం ఆకట్టుకుంది.

దేశభక్తి నిండుగా..



దేవరకొండలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్



మిర్యాలగూడలో జెండా ఆవిష్కరిస్తున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్



చెర్వుగట్టు దేవస్థానం వద్ద జెండా ఎగురవేస్తున్న ఈవో నవీన్‌కుమార్



తిరుమలగిరి సాగర్‌లో జెండా ఆవిష్కరిస్తున్న అధికారులు



నల్లగొండ జిల్లాకేంద్రంలోని పెరేడ్ గ్రౌండ్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు



మిర్యాలగూడలో వంద అడుగుల జెండా వద్ద ఎంపీ రఘువీర్‌రెడ్డి



మిర్యాలగూడలో



హైదరాబాద్‌లో జెండా ఆవిష్కరిస్తున్న జానారెడ్డి



నల్లగొండలోని లిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో



నల్లగొండలో జెండా వందనం చేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి



నకిరేకల్‌లో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీరేశం



చిట్యాలలో జెండా ఎగురవేస్తున్న మునిసిపల్ చైర్మన్ వెంకట్‌రెడ్డి



చింతపల్లిలో జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు



నల్లగొండ టీడీపీ జిల్లా కార్యాలయంలో..



బీజేపీ జిల్లా కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, నాయకులు



'నేను నా మిర్యాలగూడ' అక్షర రూపంలో విద్యార్థులు



డిండి తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ



బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న నాయకులు



సాగర్ డ్యాంపై జెండా ఆవిష్కరిస్తున్న సీఈ నాగేశ్వరరావు



నల్లగొండ సీపీఐ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న జిల్లా కార్యదర్శి సత్యం



నల్లగొండ మునిసిపల్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న చైర్మన్, కౌన్సిలర్లు



కట్టంగూరు మండలం చెర్వుఅన్నారంలో విద్యార్థుల నృత్య ప్రదర్శన



చిట్యాల: పెద్దకాపర్తిలో జెండావిష్కరణలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



హాలియా ఎంపీడీవో కార్యాలయం ఎదుట జెండావిష్కరణ



వేములపల్లిలో జెండా ఎగురవేస్తున్న మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు

సేవలకు గుర్తింపు..



మంత్రి వెంకట్‌రెడ్డి నుంచి అవార్డు అందుకుంటున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్



డీసీహెచ్ఎస్ మాతృనాయక్



డీపీఆర్వో వెంకటేశ్వర్లు



డీఎస్‌వో వెంకటేశ్వర్లు



ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్



శేఖర్‌రెడ్డి డీఎంహెచ్‌వో కార్యాలయం



జేడీఏ శ్రవణ్‌కుమార్



మునిసిపల్ కమిషనర్ అహ్మద్



నల్లగొండ ఆర్డీవో రవి

చివరి భూములకు నీరందించాలి : జూలకంటి

మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 15: కాల్వలో పేరుకపోయిన వ్యర్థాలను, కంపచెట్లు, పిచ్చి మొక్కలను తొలగించి చివరి భూములకు సాగునీరు అందించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండలంలోని రాయినాపాలెం గ్రామ శివారులోగల ముల్కలకాల్వ మేజర్ కాల్వను గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతులు తమ సొంత డబ్బులతో కాల్వ పూడిక పనులను చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా రైతులకు సాగునీరు అందకపోవడంతో కాల్వలో పిచ్చి మొక్కలు పెరిగి పూడిపోయిందని అన్నారు. నీటిని విడుదల చేసి 14 రోజులు అవుతున్నా ఇప్పటివరకు కాల్వ పూడిక పనులు చేపట్టకపోవడమేంటని ఆయన ప్రశ్నించారు. విడుదల చేస్తున్న సాగునీరు చివరి భూములకు అందకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి కంపచెట్లతో, పిచ్చిమొక్కలతో పూడిపోయిన కాల్వలకు మరమ్మతులు చేపట్టి చివరి ఆయకట్టు వరకు నీరందేలా కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు రాగిరెడ్డి వీరారెడ్డి 43వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, నాయకులు జగదీశ్చంద్ర, మంగారెడ్డి, రవినాయక్, పరుశురాములు, గోవింద్‌రెడ్డి, పాపానాయక్, గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ

వేములపల్లి, కేతేపల్లి, శాలిగౌరారం, కట్టంగూరు, నకిరేకల్, ఆగస్టు 15: జిల్లాలో గురువారం పలు చోట్ల బోనాల పండుగ నిర్వహించారు. నకిరేకల్ పట్టణంలోని తాటికల్‌రోడ్డులో గల గ్రామ దేవత ముత్యాలమ్మకు బోనాలు సమర్పించారు. మహిళలు సంప్రదాయ పద్ధతిలో బోనం కుండను అలంకరించి నైవేద్య ప్రసాదాన్ని పెట్టి సంప్రదాయ డప్పు నృత్యాల మధ్య వెళ్లి ముత్యాలమ్మకు బోనాలతో నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, చామల శ్రీనివాస్, దైద రవీందర్ పాల్గొన్నారు. వేములపల్లి మండలంలోని మొల్కపట్నం, మంగాపురం తదితర గ్రామాల్లో ఊర బోనాల పండుగను నిర్వహించారు. కేతేపల్లి మండలం చెరుకుపల్లి, కొర్లపహాడ్, కేతేపల్లి, భీమారం, చీకటిగూడెం గ్రామాల్లో ముత్యాలమ్మ పండగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాలలో వండిన నైవేద్యాన్ని, పట్టు చీరలను అమ్మవారికి సమర్పించారు. శాలిగౌరారం మార్కెట్‌లో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ అనంతరం కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. కట్టంగూరు మండలం ఈదులూరు, మునుకుంట్ల, ముత్యాలమ్మగూడెం, చెరువుఅన్నారం, కట్టంగూరు, కురుమర్తితో పాటు పలు గ్రామాల్లో గురువారం ముత్యాలమ్మ పండుగను వైభవంగా జరుపుకున్నారు.